ప్రజాశక్తి

శనివారం 6 ఏప్రిల్ 2024 | 5 | అనంతపురం

అనంత కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం జిల్లా నూతన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిగా డాక్టర్ వి.వినోద్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, ఇన్‌ఛార్జి ఎన్నికల అధికారి కేతన్ గార్గ్ చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి కలెక్టర్ జిల్లాకు చేరుకున్నారు. నూతన కలెక్టర్‌కు ఇన్‌ఛార్జి కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఒ రామకృష్ణారెడ్డి పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. కలెక్టర్ బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ తదితర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న డా॥వి.వినోద్‌కుమార్

ఎన్నికల విధులను జాగ్రత్తగా చేపట్టాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్‌కుమార్

సాధారణ ఎన్నికల నేపథ్యంలో నియమించిన నోడల్ అధికారులు ఎన్నికల విధులను జాగ్రత్తగా చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికల కోసం నియమించిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులు కంగారు పడకుండా అందరూ స్పష్టతతో, క్రమశిక్షణతో, ప్రణాళికతో పనిచేయాలన్నారు. నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ సూచనలను చదివి అవగాహన కలిగి ఉండాలన్నారు. నిర్ణీత సమయంలోపు అన్ని రకాల రిపోర్టులను ప్రొఫార్మాలో అందించాలన్నారు. ఏ సమస్య ఉన్నా 24 గంటల్లోగా పరిష్కరించాలన్నారు. ఎన్నికల కోసం నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నోడల్ అధికారులకు ఎలాంటి సమస్య ఉన్నా డిఆర్ఒ దృష్టికి తీసుకురావాలని, జెసి కూడా అందుబాటులో ఉంటారన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, సూపరింటెండెంట్ రవికుమార్, నోడల్ అధికారులు వీర్రాజు, మధుసూదన్, రావు, కుష్బు కొఠారి, ఉమామహేశ్వరమ్మ, రఘునాథ రెడ్డి, వరలక్ష్మి, బసవరాజు, వెంకటేశ్వర్లు, అప్పాజీ, రసూల్, గురుస్వామి శెట్టి, డిఐఒ రవిశంకర్ పాల్గొన్నారు.

మహమ్మద్ ఇక్బాల్

వైసిపికి ఇక్బాల్ గుడ్‌బై

◆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా ◆ వైసిపి గుర్తించకపోవడమే కారణమా..?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, హిందూపురం

శాసనమండలి సభ్యులు, హిందూపురం నియోజకవర్గం వైసిపి మాజీ సమన్వయకర్త మహమ్మద్ ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికి, వైసిపికి గుడ్‌బై చెప్పారు. ఈ మేరకు మండలి ఛైర్మన్‌కు రాజీనామా లేఖను ఫ్యాక్స్‌లో పంపారు. ఈ లేఖ ఇప్పుడు సోషియల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇక్బాల్ పోలీసు ఆఫీసర్ నుంచి రాజకీయ నాయకుడిగా మారారు. 2019కి ముందు ఆయన వైసిపిలో చేరి హిందూపురం నుంచి పోటీ చేశారు. బాలకృష్ణపై పోటీ చేసిన ఆయన ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తరువాత హిందూపురం వైసిపి సమన్వయర్తగా, ఎమ్మెల్సీగా కొనసాగారు. ప్రస్తుతం ఆయన ఈ రెండింటికీ రాజీనామా చేశారు. రాజీనామా అనంతరం ఆయన భవిష్యత్ కార్యచరణ ఏ విధంగా ఉండనుందన్న దానిపై ఇప్పటి వరకు ఆయన ఎలాంటి ప్రకటనా చేయలేదు.

పోలీసు శాఖలో ఐజిగా పనిచేసిన మహమ్మద్ ఇక్బాల్ ఉద్యోగ విరమణ తరువాత వైసిపిలో చేరారు. వెంటనే ఆయనకు 2019 సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం టిక్కెట్‌ను వైసిపి కేటాయించింది. బాలకృష్ణపై పోటీ చేసిన ఆయన ఓటమి చెందారు. అనంతరం ఎమ్మెల్సీ పదవిని ఆయనకు వైసిపి కట్టబెట్టింది. ఎమ్మెల్సీ ఉంటూనే హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్తగా ఉంటూ వచ్చారు. ఆయనకు ముందు నుంచి హిందూపురంలో ఉన్న వైసిపి నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లలేక పోయారు. నవీన్‌నిశ్చల్, రామకృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, అబ్దుల్ ఘని తదితర గ్రూపులు హిందూపురం వైసిపిలో ఉన్నాయి. వీరి మధ్య అనేక సందర్భాల్లో వివాదాలు చోటు చేసుకున్నాయి. గ్రూపు తగాదాల నడుమే వైసిపి నేత రామకృష్ణారెడ్డి హత్యకు గురయ్యారు. దానికి ప్రోత్సహం ఇక్బాలే అంటూ అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయన ప్రోద్భలంతోనే రామకృష్ణారెడ్డి హత్య జరిగినట్టు కుటుంబ సభ్యులు సైతం ఆరోపించారు. ఈ ఆరోపణల నడుమ ఇక్బాల్‌ను హిందూపురం సమన్వయకర్త బాధ్యతల నుంచి ఆ పార్టీ అధిష్టానం తప్పించింది. ఇక్బాల్ ఉన్నంత కాలం స్థానికులకే టిక్కెట్టు కేటాయించాలని వైసిపి హిందూపురం అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూ వచ్చారు. ఇక్బాల్ అనంతరం కూడా వైసిపి బయటి ప్రాంతానికి చెందిన దీపికను బిసి కోటాలో హిందూపురం సమన్వయకర్తగా నియమించింది. హిందూపురం నుంచి మార్చిన తర్వాత మరో నియోజకవర్గంలో అవకాశం కల్పిస్తారని ఇక్బాల్ ఆశించారు. సొంత జిల్లా అయిన కర్నూలులోనైనా అవకాశం ఉంటుందని భావించారు. కాని ఎక్కడా ఆయనకు వైసిపి అవకాశం కల్పించలేదు. పార్టీ కార్యక్రమాలకు సైతం పిలుపుల్లేకుండా పోయాయి. ఈ పరిణామాలతో ఇక్బాల్ తీవ్ర మనస్తాపానికి గురైనట్టు తెలుస్తోంది. ప్రాధాన్యతలేని చోట కొనసాగడం ఎందుకన్న ఉద్దేశంతో వైసిపికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తూ ప్రకటన చేశారనే చర్చ రాజకీయవర్గాల్లో కొనసాగుతోంది.

భవిష్యత్ కార్యచరణ ఏమిటో ?

పోలీసు అధికారిగా ఉన్న ఇక్బాల్ రాజకీయ నాయకుడిగా మారార. ప్రస్తుతం రాజకీయ అరంగేట్రం చేసిన వైసిపిని వీడారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన భవిష్యత్ ఏ రకంగా ఉండనుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో విన్పిస్తోంది. భవిష్యత్తు కార్యచరణ ఏమిటన్నదానిపై ఇప్పటి వరకు ఆయన ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఎన్నికల్లో అభ్యర్థులు ప్రకటించే వరకు మౌనంగా ఉన్న ఆయన ఇప్పుడు ఉన్నఫలంగా రాజీనామా చేయడం చర్చనీయాంశం అవుతోంది. ఆయన మరేదైనా పార్టీలో చేరాతారా.? లేక రాజకీయాలకు దూరంగా ఉంటారా.? అన్న చర్చనడుస్తోంది. ఒకానొక సందర్భంలో టిడిపి నుంచి ఆయనకు అనంతపురం టిక్కెట్టు కేటాయించే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగింది. టిడిపి అధిష్టానం అనూహ్యంగా అనంతపురం టిక్కెట్టును దగ్గుపాటి వెంకట ప్రసాద్‌కు కేటాయించింది. రెండు పార్టీల వైపు నుంచి దాదాపుగా టిక్కెట్ల ఖరారు పూర్తయిన నేపథ్యంలో ఆయన వైసిపికి రాజీనామా చేశారు. భవిష్యత్తు నిర్ణయం ఏమిటన్న దానిపై త్వరలో ఆయన తన నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

చిరస్మరణీయులు డా॥బాబు జగ్జీవన్ రామ్

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయులని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి తదితరులు హాజరై జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి బాబు జగ్జీవన్ రామ్ మహోన్నతమైన సేవ చేశారని కొనియాడారు. కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. నవభారత నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదన్నారు. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి, డిపిఒ ప్రభాకర్ రావు, డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్పలలో సమావేశం నిర్వహించిన వైసిపి అసమ్మతి దళిత, బిసి నాయకులు

శింగనమల వైసిపిలో

మారని అసమ్మతి స్వరం..!

◆మూకుమ్మడి రాజీనామాలు చేస్తామంటూ ప్రకటన

◆దళితులు, బిసిలను గుర్తించడం లేదంటూ ఆవేదన

ప్రజాశక్తి-నార్పల

శింగనమల వైసిపిలో అసమ్మతి చిచ్చు తగ్గడం లేదు. అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేస్తూ గత నెల రోజులుగా అసమ్మతి నేతలు పార్టీ అధిష్టానంకు వివిధ రూపాల్లో విజ్ఞప్తులు చేస్తునే ఉన్నారు. తాజాగా ఈ అసమ్మతి గ్రూపులోని దళిత, బిసి నేతలు శుక్రవారం ఉదయం నార్పల మండల కేంద్రం సమీపంలోని వైసిపి సీనియర్ నాయకులు మిద్దె కుళ్లాయప్ప వ్యవసాయ క్షేత్రంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మిద్దె కుళ్లాయప్పతో పాటు సామలూరు రాజగోపాల్, మాజీ మండల కన్వీనర్ పట్నం నాగేష్, బుక్కరాయసముద్రం ఎంపిపి భర్త బుల్లె నారాయణస్వామి, శింగనమల మాజీ జెడ్పీటీసీ తరిమిల రామకృష్ణతో పాటు దాదాపు 200 మంది పాల్గొన్నారు. శింగనమల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు విషయంలో అధిష్టానంతో వీరంతా ఇప్పటికే విభేదించి పలు రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. అభ్యర్థిని మార్చాల్సిందే అంటూ పట్టుబడుతున్నారు. తాజాగా జరిగిన సమావేశంలో అసమ్మతి నేతలు ఏకంగా పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలువురు అసమ్మతి నేతలు మాట్లాడుతూ దళిత నియోజకవర్గమైన శింగనమలలో అగ్రవర్ణాల ఆధిపత్యం ఎక్కువైందని ఆవేదన చెందారు. దళిత నాయకులకు అడుగడుగునా అన్యాయం, అవమానం జరుగుతోందన్నారు. దళితులు, బీసీల భుజాలపై అగ్రవర్ణ ఆధిపత్యం సవారీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల క్రితం సాక్షాత్తు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి బస్సుయాత్ర సందర్భంగా జిల్లాకు విచ్చేస్తే కనీసం తమగోడును చెప్పుకుందామంటే కలిసే అవకాశం కూడా ఇవ్వలేదన్నారు. కేవలం అగ్రవర్ణాలకు చెందిన వారికే మాత్రమే జగన్మోహన్‌రెడ్డి కలిసే అవకాశం ఇచ్చారన్నారు. వైసిపిలో దళితులు, బీసీలకు ఏ మాత్రం విలువ లేదన్నారు. టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చామంటు గొప్పలు చెప్పుకుంటున్నారే గానీ, ఆ టిప్పర్ డ్రైవర్ వెనుక ఏ నాయకుడు ఉన్నారో అందరికీ తెలుసన్నారు. ఇలాంటి పార్టీలో ఎక్కువ రోజులు కొనసాగి పరిస్థితులు లేవన్నారు. త్వరలో వైసిపికి మూకుమ్మడి రాజీనామా చేస్తామని సమావేశంలో అసమ్మతి నాయకులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రామాంజినేయులు. సూర్యనారాయణతో పాటు పుట్లూరు, యల్లనూరు, శింగనమల, బుక్కరాయసముద్రం, నార్పల మండలాలకు చెందిన వైసిపి అసమ్మతి నేతలు పాల్గొన్నారు.

పకడ్బందీగా తనిఖీలు : డీఎస్పీ

కళ్యాణదుర్గంరూరల్ : కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని డీఎస్పీ బి.శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం కందుకూరు మండల పరిధిలోని ఓబుగానుపల్లి సరిహద్దు చెక్‌పోస్టును డీఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో కర్ణాటక నుంచి మద్యం రవాణా జరగకుండా చూడాలన్నారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక చెక్‌పోస్టును డీఎస్పీ శ్రీనివాసులు

‘రీటా నేర్పిన పాఠం’ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సామాజిక స్పృహ, పోరాట పటిమకు నిదర్శనంగా నిలిచిన ‘రీటా నేర్పిన పాఠం’ పుస్తకాన్ని శుక్రవారం నాడు అనంతపురం నగరంలోని ఎన్జీవో హోంలో విడుదల చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ పోరాట జీవిత విశేషాలు, సామాజిక కార్మిక వర్గం చైతన్యం, హక్కుల కోసం చేసిన సేవలు, పెట్టుబడి దారులు, మతతత్వ వాదులు నుంచి ఎదురైన ఇబ్బందులు, నాడు- నేడు కార్మిక వర్గం స్థితిగతులను తెలియజేస్తూ ఈ పుస్తకాన్ని రూపొందించారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రచయత ఆర్.శశికళ, డాక్టర్ పి.ప్రసూన ముఖ్య వక్తలుగా హాజరై ‘రీటా నేర్పిన పాఠం’ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశికళ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం నేడు పొందుతున్న హక్కులు, సౌకర్యాలు నాడు ఎందరో మహనీయులు పోరాటాలతో సాధించుకున్నవే అన్నారు. అలాంటి పోరాటాల్లో బృందాకరత్ నాయకత్వం వహించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. టెక్స్‌టైల్స్ మిల్లు కార్మికులు పడిన కష్టాలు, ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు పుస్తకంలో పొందుపరిచారని తెలిపారు. సామాన్య కార్మికులను సంఘటితం చేసి వారిలో నాయకత్వాన్ని పెంపొందించిన తీరు అద్భుతంగా ఉందన్నారు. ట్రేడ్ యూనియన్‌లలో కార్మికులను భాగస్వామ్యులను చేసి హక్కుల సాధన కోసం చేసిన పోరాటం ఆదర్శనీయం అన్నారు. అభివృద్ధి పేరుతో నాడు జరిగిన విధ్వంసాన్ని ఎదురించడం స్ఫూర్తిదాయకం అన్నారు. నాడు కార్మిక వర్గం, సమాజం ఎదుర్కొన్న సమస్యలు నేటికి ఎదురవుతూనే ఉన్నాయని తెలిపారు. జెవివి నాయకురాలు డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ బృందాకరత్ ఉద్యమాల చరిత్రను చదవడం అవసరం అన్నారు. ఆమె చిన్నతనం నుంచే సమస్యలు ఎదుర్కొని మనోధైర్యంతో ముందు సాగిన తీరు ఆదర్శం అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితులై విద్యార్థి సంఘం నుంచి పోరాట జీవితాన్ని ఆరంభించారని తెలిపారు. కార్మిక సంఘం నాయకురాలిగా కార్మికులు పడిన కష్టాలను చలించి అప్పటి పాలకులకు వ్యతిరేకంగా సంఘటితమైన పోరాటాలు కొనసాగించారని గుర్తు చేశారు. ఎన్నో అవమానాలు, అవహేళనలు, ఇబ్బందులు ఎదురైన నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగని పోరాటం సాగించి బృందాకారత్ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ బృందాకారత్ పోరాటాల్లో భాగంగా జిల్లాకు కూడా వచ్చారని గుర్తు చేశారు. దేశంలో మహిళలు, కార్మికులకు అన్యాయం జరిగినా వారి పక్షాన పోరాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సంస్థ భానుజ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినమ్మ, సామాజికవేత్త బోస్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు దేవేంద్రమ్మ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, నాయకులు చిత్తప్ప, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, యోగా కటకం క్రిష్ణవేణి, రచయితలు డాక్టర్ ప్రగతి, రియాజుద్దీన్, నానీల నాగేంద్ర, అధ్యాపకులు నగరూరు రసూల్, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీటా నేర్పిన పాఠం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు, ఐద్వా నాయకులు

తాడిపత్రి నియోజకవర్గ మేనిఫెస్టో ప్రకటించాలి

సిపిఎం నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న నాయకులు తాడిపత్రి అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక మేనిఫెస్టోను ప్రకటించాలని సిపిఎం నాయకులు జగన్‌హన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఎం అనుబంధ సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు కేతిరెడ్డి పెద్దారెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి నియోజకవర్గంపై ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తాడిపత్రి ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఏర్పడినా స్థానికులకు అవకాశం కల్పించలేకపోయారన్నారు. ఇది పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. వేలాదిమంది కార్మికులు ఉపాధి పొందుతున్న గ్రానైట్, నాపరాయి పరిశ్రమ లు పాలకుల నిర్లక్ష్యానికి బలై అంతరించిపోతున్నాయన్నారు. వీటిపి ఆయా పార్టీల అభ్యర్థులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఇకపోతే పింఛన్ పంపిణీ విధానంపై ఇరువురు పార్టీలు మానవతా దృక్పథంతో ఆలోచించాలన్నారు. ప్రస్తుతం నమోదవుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మృత్యువాత పడే అవకాశం ఉందన్నారు. తాడిపత్రి మండలంలోని చిన్న పోలమడ గ్రామంలో పింఛన్ పొందే క్రమంలో మృతిచెందడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జగన్మోహన్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, పట్టణ కార్యదర్శి రామ్మోహన్, పూసల సంఘం కార్యదర్శి చంటి, రమణ, సాయి, హనుమంతు, పండు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న సిపిఎం, అనుబంధ సంఘం నాయకులు



విజయవాడలో టిడిపిలోకి చేరిన వారితో నారాలోకేష్

వైసిపికి భారీ షాక్

టిడిపిలో చేరిన పలువురు ‘అనంత’ కార్పొరేటర్లు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. పలువురు కార్పొరేటర్లు టిడిపిలో చేరారు. శుక్రవారం వైసిపి నాయకులు జయరాం నాయుడు, 23 డివిజన్ కార్పొరేటర్ హరిత, అనంతపురం రూరల్ మాజీ ఎంపిపి హేమలత, అనంతపురం రూరల్ సర్పంచ్ ఉదయ్, ఎంపిటిసి జ్యోతి, 12వ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫకద్దీన్, మార్కెట్ యార్డు డైరక్టర్ గోవిందు, అనంతపురం రూరల్ నాయకులు శ్రీరాములు, సుధాకర్, తదితరులు విజయవాడలోని లోకేష్ నివాసంలోటిడిపిలో చేరారు. ఈ సందర్భంగా నారాలోకేష్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించి చంద్రబాబు నేతృత్వంలో పని చేయడానికి వచ్చే వారందరికీ పార్టీ తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ అన్నారు. పార్టీలో చేరిన వారు సుధాకర్, నారాయణస్వామి, షేక్ షావలి, రమణ, లక్ష్మీదేవి, జయ బూన్ బీ, ఫిరోజ్, మల్ రాయుడు, పల్లవి, నాయుడు, శశాంక్ రాహుల్, రామ్మోహన్, చంద్ర, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

అలాగే అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని 40 డివిజన్ కార్పొరేటర్ స్వతంత్రంగా గెలుపొంది వైసిపి వైపు ఉన్న కార్పొరేటర్ శ్రీలక్ష్మితో పాటు ఆమె భర్త మధు రాయల్, వందలాది మంది టిడిపిలో చేరారు. వీరికి దగ్గుపాటి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సరిహద్దు గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

సరిహద్దు గ్రామాల్లో పోలీసుల కవాతు

రాయదుర్గం : ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం గుమ్మగట్ట మండలంలోని పలు సరిహద్దు గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఇందులో భాగంగా గొల్లపల్లి, గలగల, కె.పి.దొడ్డి, 75 వీరాపురం గ్రామాల్లో కవాతు నిర్వహించి కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమ మద్యం, డబ్బు, ఆయుధాలు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నివారణకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెబ్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక నుంచి డబ్బు, మద్యం, ఇతర సామగ్రి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎఐఎస్ శ్రీరామ్, రాయదుర్గం పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, సెబ్ సిఐ మురళీకృష్ణ, కర్నాటక రాష్ట్రం మొలకాల్మూరు, చెళ్లికెర, హిరయూరు సబ్ డివిజన్లకు చెందిన ఎక్సైజ్ సి.ఐలు రమేష్, నాగరాజు, కిరణ్, అప్పాసాబ్, జుల్ఫీ, ఎస్ఐలు రామకృష్ణ, మంజునాథ, తిప్పయ్య, రుద్రగౌడ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బూదగవి వద్ద రోడ్డుప్రమాదం

15 ముంది కూలీలకు గాయాలు - ఇద్దరి పరిస్థితి విషమం

బోల్తా పడిన కూలీల ఆటో, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీలు

వజ్రకరూరు : ఉరవకొండ మండలం బూదగవి వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 15 మంది కూలీలు గాయపడ్డారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళ్తే... విడపనకల్లు మండలం మాళాపురం గ్రామం నుంచి 15 మంది కూలీలు మిరపకాయలు కోసేందుకు ఇంద్రావతి గ్రామానికి బయలుదేరారు. ఆటో బూదగవి వద్దకు రాగానే గొర్రెలు అడ్డు రావడంతో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. దీంతో కూలీలందరూ గాయపడ్డారు. వెంటనే స్థానికులు గమనించి 108 ద్వారా క్షతగాత్రులను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ముగ్గురిని అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉరవకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను ఎంపిక చేసినందుకు పిసిసి అధ్యక్షులు షర్మిలతోపాటు సహకరించిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష నాయకులు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తొత్తులుగా మారారన్నారు. టిడిపి, జనసేన, బిజెపితో బహిరంగంగా పొత్తు పెట్టుకుంటే వైసిపి ప్రభుత్వం కనిపించకుండానే పొత్తు పెట్టుకుందని ఆరోపించారు. రాష్ట్రంలో వైసిపి,టిడిపి అనుసరిస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. 20ఏళ్లగా నియోజకవర్గంలో పయ్యావుల కేశవ్, వై.విశ్వేశ్వరరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేయలేదన్నారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేరలేదన్నారు.. రాయలసీమ జిల్లాలకు సాగు తాగునీరు సమస్య పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, ఉరవకొండ నియోజకవర్గంలో తనను గెలిపిస్తే నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు, ఉరవకొండలో తాగునీరు సమస్య లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మెంటారింగ్ కళాశాలగా 'గేట్స్'

గుత్తి : గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు మెంటారింగ్ కళాశాలగా గుర్తింపు లభించినట్లు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల రఘునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ న్యాక్ అక్రిడేషన్ కోసం వెళ్లే కళాశాలలకు మార్గదర్శకత్వం వహించే వాటిని మెంటారింగ్ కళాశాలలు అంటారన్నారు. ఎపి రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ తమ కళాశాలకు మెంటారింగ్ కళాశాలగా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు గుర్తింపు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వీకే.పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ సురయ పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE 1ST ADDL. DISTRICT JUDGE, GUNTUR.
M.V.O.P. 217/2022

Between :
Kunchepa Itoba and anothers... Petitioners
And
Chandrakkagari Lakshmi Devi and others
.... Respondents

R1 :- Chandrakkagari Lakshmi Devi W/o Narayana Swamy, Door No. 1-195, B.C. Colony, Amidyala, Uravakonda, Anantha puram District.

పై నెంబరు పిటీషన్‌ని పిటీషనర్లు నష్ట పరిహారం కోరుచూ ఓ.పి.ని దాఖలు చేసినారు. సదరు ఓ.పి.లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది. 17-5-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 17-5-2024

వి.బ్రహ్మారెడ్డి,
అడ్వకేట్, గుంటూరు.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కదిరి
O.S.No :94/2021

Between:
షేక్ రజియా W/o S.చాంద్ బాష D/o S.కమాల్ సాబ్, మర్తాడు గ్రామం, గార్లదిన్నె మండలం, అనంతపురం జిల్లా.
...వాది

మరియు

షేక్ ఇమామ్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

4వ ప్రతివాదికి దావా నోటీసు

To
D4:షేక్ హుసేన్ సాబ్, S/o S.కమాల్ సాబ్, D.No:34/134, చంద్రబాబు కాలనీ, అనంతపురం జిల్లా.

అను మీపైన వాది అయినటువంటి షేక్ రజియా, తనకు రావలసిన 1/9 భాగం, బాగ పరిష్కారం కొరకు నిమత్తం పై వారి కోర్టు నందు దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం 15/04/2024 వ తేదిన వాయిదా ఉన్నది.సదరు వాయిదా తేదిన ఉదయం 10:30 గం॥లకు స్వయముగా కాని లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపనులు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షంలో తీర్మానం చేయబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:15/04/2024
స్థలం:కదిరి

వి.ప్రసాద్‌రెడ్డి, బి.ఎ., బి.ఎల్,
వాదితరుపు వకీలు, కదిరి.

IN THE COURTOF THE HON'BLE 3rd ADDL JUDGE ANANTAPURAMU.
E.P.No:344/2023 in A.ANo:67/2018

Between:
M/S Shriram Finance limited.(formerly Known as Shriram Transport Finance Company Ltd.) a Limited Company incorporate under the indian Companies Act..,1956, having its registered Office, at 123, angappa Naicken Steet, Chennai-600 001, and a branch at D.No.1/745/21, 2nd Floor Main Road Beside SBI(ADB) Bank, Kadiri, Anantapuramu (Dist) Represented By Its G.P.A Holder Mr. S.Mastan Vall, S/o.Mr.Khsaim valli, Now employed in the companies Branch collection Manager, functioning from Kadiri Branch ...D.Hr

And

1.P.Ramana Reddy
2.J.Bhasakar ...J.Dr.s

Notice TO J.Dr NO.1 & 2

1.P.Ramana Reddy S/o Peddi Reddy, D.No11/12, Cherlopalli (Village), Brmhanapalli (P), Kadiri (M), Anantapuramu (Dist).
2.J.Bhasakar S/o Nagappa, D.No11/25, Cherlopalli (Village), Brmhanapalli (P), Kadiri (M), Anantapuramu (Dist).

ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా ప్రతివాదులు J.Dr. NO.1 & 2 హాజరు నిమిత్తం12-04-2024వ తేది వాయిదా వున్నది. కావున పై తేది రోజు ఉదయం 10:30 గంటలకు స్వతహాగా కాని, వకీలు ద్వారా కాని హాజరై ఏవైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(By order of the court)
D.Malleswara Reddy,
Advocate, Anantapur

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.107/2023

Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road, Ananthapuram Town- 515001. (A.P)
...Applicant

And

1) A.Adhilakshmamma
2) A.Gurappa **...Respondents**

Notice to Respondent No.1 & 2

R.1:A.Adhilakshmamma W/o A.Gurappa, aged 40 years, Hindu, doing Fruits Business, D.No:17-852, Neeruganti Street, Old Town, Ananthapuramu Town Mobile:7075013530
R.2:A.Gurappa S/o Chinna Mankalappa, aged 55 years, Hindu, D.No:19-4-350-2, Araveti Nagar, Ananthapuramu Town-515001,

పై నెంబరు కేసులో 1 మరియు 2వ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం మరియు సమాధానము వేయుటకు 30/04/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది,
అనంతపురం, సెల్:9849665596

కృత్రిమ అవయవం వితరణ

అనంతపురం : బుక్కరాయసముద్రం మండలం భద్రంపల్లి గ్రామానికి చెందిన తరుణ్‌కు అమ్మ సంస్థ అధ్యక్షులు తరిమెల రమణారెడ్డి కృత్రిమ కాలును వితరణ చేశారు. తరుణ్ రైలు ప్రమాదంలో కాలును కోల్పోయాడు. విషయం తెలుసుకున్న రమణారెడ్డి విద్యార్థిని నగరంలోని డాక్టర్ జగదీష్ వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించడంతోపాటు రూ.60వేలు విలువజేసే కృత్రిమ కాలును వితరణ చేశారు. తర్వాత రూ.15వేలు ఆర్థికసాయం అందజేశారు.

వైసిపితోనే సంక్షేమం, అభివృద్ధి

వజ్రకరూరు : వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి, వెంకటాంపల్లి పెద్దతండా గ్రామాల్లో టిటిడి బోర్డు సభ్యులు అశ్వర్థ్‌నాయక్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాలకు పథకాలు చేరాలంటే మరోసారి జగన్‌ను సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

అనంతపురం : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రియా ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని పాత రజనీబార్ వద్ద ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఛైర్మన్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ 5, 6, 7వ తేదీల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

6వరోడ్డులో..

అనంతపురం : నగరంలోని 6వరోడ్డులో ఉన్న బెతెస్థ కల్వరి చర్చి పాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో కిమ్స్ సవీరా ఆసుపత్రి వారు శుక్రవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ షేక్ రహంతుల్లా మాట్లాడుతూ ఖర్చుతో కూడుకున్న గుండెకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ చంద్ర, పార్టీ సేవాదళ్ నాయకులు జయచంద్ర, చంద్ర, రమేష్, నాయకులు నాగ సుందర్‌రెడ్డి, కురువ సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన వైసిపి నాయకులు సద్దికూటి ఎం.ప్రభాకర్‌రెడ్డి, ఎంగిడి చిన్న ఓబుళపతి, ఎంగిడి సంధ్య తదితరులు శుక్రవారం టిడిపిలో చేరారు. ఈమేరకు అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీతమ్మ, శ్రీరామ్ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, బోయ శ్రీనివాసులు, రమేష్‌నాయుడు, మాధవరెడ్డి, నారాయణస్వామి, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులునాయుడు, వడ్డే నాగేంద్ర, రంగనాథరెడ్డి, కృష్ణమోహన్‌చౌదరి, శివారెడ్డి పాల్గొన్నారు.

టిడిపి కండువాలు కప్పుతున్న పరిటాల సునీత

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : రిలయన్స్ డిజిటల్ పైన, 2వ ఫ్లోర్, సుభాష్‌రోడ్డు, క్లాక్‌టవర్ దగ్గర, అనంతపురం. -వలీసాబ్ రోడ్, అరబిక్ రెస్టారెంట్ ఎదురు, కదిరి.
-లక్ష్మీబజార్, అనంతపురం మెయిన్‌రోడ్డు, ఎపిజిబి బ్యాంక్ దగ్గర,రాయదుర్గం.
- ఫస్ట్‌ఫ్లోర్, వాల్మీకి సర్కిల్, కళ్యాణదుర్గం. -చలపతి ఎన్‌క్లేవ్, ఫస్ట్‌ఫ్లోర్, పరిగిల్ బస్టాప్ దగ్గర, హిందుపూర్. - ఫస్ట్‌ఫ్లోర్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర,గుంతకల్.ఫోన్ :
-డోర్ నెం.22-503, సబ్ జైల్ ఎదురు, యాదవ స్ట్రీట్ మెయిన్ రోడ్డు, ధర్మవరం. - డోర్.నెం.15/391, ఫస్ట్ ఫ్లోర్, అశోక్ పిల్లర్ దగ్గర, తాడిపత్రి.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-04-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 2732.75 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #10-314, 2 nd Floor, Subhash Road, Near Clock Tower, Anantapuram, PIN -515001, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#10-314, 2nd Floor, Subhash Road, Near Clock Tower, Anantapuram , PIN - 515001,
AUTHORISED PERSON ZONAL MANAGER,
CHANDRASEKHAR REDDY PH:99666-44110

విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై విచారణ జరిపించండి

ఎస్ఎస్ఎ ఎపిసికి ఎస్ఎఫ్ఐ నేతల వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

గుంతకల్లు కెజిబివి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కావ్య ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షా అభియాన్ ఎపిఒ జె.వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుంతకల్లు మండల కేంద్రంలోని మైనారిటీ కేజీబీవీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కావ్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక రూపాల్లో సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ కొందరు అధికారులు, సిబ్బంది వల్ల పక్కదారి పడుతూ విద్యార్థులను నష్టం కలిగిస్తోందన్నారు. పాఠశాల ఎస్ఓలు కొంతమంది వాళ్ల జేబులు నింపుకునే ప్రయత్నం కొనసాగిస్తున్నారని విమర్శించారు. గుంతకల్లులోని కేజీబీవీలో 7,8 నెలల నుంచి పాఠశాల విద్యార్థులు కనీసమైన నాణ్యమైన భోజనం ఇవ్వకుండా కనీసం మౌలిక వసతులు కూడా కల్పించుకోకుండా విద్యార్థులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులను మానసికంగా నైతికంగా ఒత్తిడి గురి చేస్తూ పాఠశాలలో విద్యార్థులతో టాయిలెట్స్ శుభ్రం చేయించడం, వంట పనులు చేయించడం, వంట పాత్రలు కడిగించడం వంటి అనేక పనులు చేయిస్తూ విద్యార్థుల్ని మానసికంగా ఒత్తిడి గురిచేస్తున్నారని తెలిపారు. ప్రశ్నిస్తే అలాంటి విద్యార్థులను గతంలో టార్గెట్ చేసి విద్యార్థులను వేధింపులు గురి చేయడం ప్రారంభించే వారని తెలిపారు. ఇలాంటి ఒత్తిడి భరించలేక ఇప్పటికే చాలా మంది విద్యార్థులు పాఠశాల వదిలేసి వెళ్లిపోయారన్నారు. మూడు రోజుల క్రితం పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పాఠశాలలోకి వచ్చి ఎందుకు మా పాప అందరికీ విద్యార్థినిలకు భోజనం పెట్టడం లేదు టాయిలెట్స్ ఎందుకు కడిగిస్తున్నారు, మీరు జీతాలు తీసుకుంటున్నారు కదా అని ప్రశ్నించినందుకు గుంతకల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ద్వారా బెదిరించే చర్యలకు ఒడిగట్టారని తెలిపారు. విద్యార్థిని తండ్రి ఇంటికి వెళ్లిన తర్వాత విద్యార్థిని గదిలోకి పిలిచి తీవ్రంగా కొట్టి వేధించారని తెలిపారు. విచారణ చేసిన ఎంఈఓ, డిప్యూటీ డిఈఓ, ఏపిసి ఎందుకు ఇప్పటి దాకా పాఠశాల ఎస్ఓ, సిబ్బందిపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇలాంటి ఎస్ఓ, సిబ్బందికి తగిన శిక్ష పడాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భీమేష్, నాయకులు సోము, చందు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ ఎపిఒకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఒక్క అవకాశం ఇవ్వండి

కాంగ్రెస్ అభ్యర్థి ఎంబి.చిన్నప్పయ్య

ప్రజాశక్తి-రాయదుర్గం

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇస్తే ఆగిన అభివృద్ధిని చేసి చూపుతామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంబి.చిన్నప్పయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం ఎదుట ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు అటు టిడిపి, ఇటు వైసిపిని చూశారన్నారు. వీరిద్దరూ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ప్రధాని మోదీ వద్ద తాకట్టు పెట్టారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగులకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర విభజన కారణంగా కాంగ్రెస్‌ను ప్రజలు దూరం పెట్టారన్నారు. అయితే నేడు విభజనను అర్థం చేసుకున్నారన్నారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందని ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోయాయన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే కుదిరేముఖ ఉక్కు పరిశ్రమ రాయదుర్గానికి వచ్చి ఉండేదన్నారు. తద్వారా వేలాదిమందికి ఉపాధి లభించేదన్నారు. అలాగే శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కాంగ్రెస్ వల్లే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు, కేంద్రం రూ.150 లక్షల కోట్లు అప్పులు చేశాయన్నారు. బిటిపి ఎత్తిపోతల పథకం చేపడతామని ఇటు టిడిపి, అటు వైసిపిలు హామీ ఇచ్చినా పూర్తి చేసిన పాపానపోలేదన్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపిస్తే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ డీ.హీరేహాల్ మండల కార్యదర్శి అశోక్, రాయదుర్గం మండల కార్యదర్శి రామాంజనేయులు, బొమ్మనహాల్ కార్యదర్శి మారన్న, గుమ్మగట్ట మండల కార్యదర్శి లోకనాథ్‌రెడ్డి, కణేకల్ మండల కార్యదర్శి హారున్‌బాషా, పట్టణ కార్యదర్శి వడ్డే జయన్న, మారెన్న, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి చేరిన వారికి కండువా కప్పుతున్న ఎంబి.చిన్నప్పయ్య

నిరుపేదను దీవించండి..సేవకుడిగా పనిచేస్తా..

ప్రజాశక్తి-శింగనమల

ఎం.వీరాంజనేయులు

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎం.వీరాంజనేయులు

'నిరుపేద కుటుంబం నుంచి వచ్చా.. మీరు ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తా..' అంటూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు వేడుకున్నారు. శుక్రవారం గార్లదిన్నె మండల పరిధిలోని ఇల్లూరు, ముంటిమడుగు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణతో కలిసి 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను గడప గడపకూ తిరిగి చెప్పామన్నారు. అలాంటి చెప్పుకునేవి టిడిపి పథకాలు ఉన్నాయా.. ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగన్ సిఎం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ పామిడి వీరాంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, అనంతపురం డిప్యూటీ మేయర్ కొగటం భాస్కర్‌రెడ్డి, నాయకులు నరేంద్రరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ ప్రచారం

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, భర్త వీరాంజనేయులుకు మద్దతుగా రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ సిహెచ్ ప్రమీల శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని లోలూరు, అకులేడు, మదిరేపల్లి, నాగులగుడెం, నాగులగూడెం తండా, చిన్న జలాలపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి..అండగా ఉంటా : గుమ్మనూరు

ప్రజాశక్తి-పామిడి

'మీపై నమ్మకంతో ఇక్కడికి వచ్చా.. ఎన్నికల్లో ఆదరించండి.. అండగా ఉంటూ సేవ చేస్తా' అంటూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. ముందుగా స్థానిక విద్యామందిరం, బీసీసీ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కజేయకుండా కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా జయరామ్ మాట్లాడుతూ తనకోసం వచ్చిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మీ ఆప్యాయత.. అనురాగం మరువలేనిదన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవ చేస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో జయరామ్ తనయుడు ఈశ్వర్, సోదరుడు నారాయణ, నాయకులు పత్తి హిమబిందు, కత్రిమల ప్రభాకర్‌చౌదరి, జింకల సంజీవకుమార్, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, గౌస్, జనసేన మండల అధ్యక్షుడు ధను, స్టేషన్ సుంకిరెడ్డి, గంప మల్లయ్య, బొమ్మ మోహన్, తిమ్మప్ప, కరూరు శివశంకర్, సీన, రమేష్‌నాయక్, కాలవగడ్డ రంగనాయకులు, సత్య, నిమ్మకాయల శీన, నిమ్మకాయల ప్రసాద్, హోటల్ గోవిందు, కొట్టాల ఓబులేసు, పసల నాగరాజు, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మనూరు జయరామ్‌కు స్వాగతం పలుకుతున్న పామిడివాసులు

రైతులకు పరామర్శ

మండలంలోని సొరకాయలపేట గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఎరువు దిబ్బలు, వాములు కాలిన రైతులను ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ సోదరుడు శ్రీనివాసులు పరామర్శించారు. వాములు కాలుతున్నట్లు తెలుసుకున్న శ్రీనివాసులు వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి ఫోన్ చేసి ఫైర్ ఇంజిన్లను పిలిపించారు. వారు వచ్చి మంటలను అదుపు చేశారు. తర్వాత రైతుల వద్దకు చేరుకుని పరామర్శించారు.

గుత్తి : అందరం కలిసికట్టుగా పని చేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సిఎంను చేసుకుందామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఇందులో భాగంగా పట్టణ శివారులోని జడ్ వీరారెడ్డి కాలనీకు వెళ్లి కౌన్సిలర్ షేక్ పర్వీన్, 17వ వార్డు ఇన్‌ఛార్జి ఎస్ఎం.బాషా, 18వ వార్డు ఇన్‌ఛార్జి ఎంకె.చౌదరిని కలిశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేసి.హరి, హిమబిందు, రసూల్, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగన్ అసత్య ప్రచారాలను నమ్మొద్దు

ప్రజాశక్తి-రాయదుర్గం

కాలవ శ్రీనివాసులు

విలేకరులతో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

వైసిపి అధినేత జగన్ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మంజునాథ్‌గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వసుంధర, పట్టణ అధ్యక్షులు అంబాజీరావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్, మోడీ గ్యారెంటీ ప్రజలను అభివృద్ధి, సంక్షేమ వైపు తీసుకువెళ్తాయన్నారు. కూటమికి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక జగన్ అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. పింఛన్ల పంపిణీ లోపం ప్రభుత్వానిదైతే.. కూటమిపై నెట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎన్‌డిఎ కూటమికి 160 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంటు స్థానాల్లో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సుస్థిర నాయకత్వం కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు వల్లే సాధ్యం అవుతుందన్నారు. జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. జగన్‌ను తక్షణం గద్దె దింపాలని ప్రజలు కతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, డి.హీరేహాల్ మండల కన్వీనర్ హనుమంతురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రెండు కార్లు ఢీ.. వ్యక్తి మృతి

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కార్లు

బెలుగుప్ప : మండల పరిధిలోని హనిమిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం రెండు కార్లు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో విశ్రాంత వైద్యాధికారి నాగేశ్వరప్ప (70) మృతిచెందాడు. మరో ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. ఎస్ఐ శివ తెలిపిన వివరాల మేరకు... కోనసీమ జిల్లా గన్నవరానికి చెందిన విశ్రాంత వైద్యాధికారి నాగేశ్వరప్ప రాయదుర్గంలో ఉన్న బంధువు మృతి చెందడంతో కారులో చూసేందుకు వస్తుండగా హనిమిరెడ్డిపల్లి సమీపంలోకి రాగానే ఆ సమయంలో కళ్యాణదుర్గం నుంచి మరో కారు ఢీకొంది. దీంతో నాగేశ్వరప్ప తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటిన 108 సాయంతో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మరో కారులో ఉన్న ఉపాధ్యాయులు హరికృష్ణ, తిప్పేస్వామి, తిప్పేస్వామి, రామచంద్ర, రాజశేఖర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జూదరులు అరెస్టు

అనంతపురం క్రైం : నగరంలోని 5వ రోడ్డులోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్టు చేసినట్లు త్రీటౌన్ సీఐ ధరణికిషోర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో దాడులు నిర్వహించి 10మందిని అరెస్టు చేసి రూ.1,27,640 నగదు, 10 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సెల్.. 9490618679కు తెలియజేయాలని కోరారు.

జూద గృహంపై దాడి.. 12 మంది అరెస్టు

తాడిపత్రి : పట్టణంలోని సంజీవ్‌నగర్‌లో జూదం ఆడిస్తున్న ఓ ఇంటిపై పట్టణ పోలీసులు దాడి చేసి రూ.1,25,370 నగదు స్వాధీనం చేసుకోవడంతోపాటు 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాత్రి ఒంటిగంట సమయంలో తాడిపత్రిలోని సంజీవనగర్ రెండవ రోడ్డులో మున్సిపల్ పార్క్ ఎదురుగా ఉన్న చౌటిపల్లి రంగారెడ్డి ఇంట్లో కొందరు జూదం ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేసినట్లు తెలిపారు. దాడిలో జూదం ఆడిస్తున్న చౌడేపల్లి రంగారెడ్డితోపాటు చాగల శ్రీరాములు, షేక్ మహమ్మద్ రఫీ, వెలమ పుల్లయ్య, కొప్పుల హరికృష్ణ, కోడిగాళ్ల అల్తాఫ్, కోడిగుడ్ల తిరుమలేష్, లింగం చంద్రమౌళి, రాగిపాటి అమీర్‌బాషా, దేవర నాగసుబ్బ, సాజిద్, కాగితాల హిదాయతుల్లాను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.1,25,370 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ గౌస్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా పట్టివేత

గుత్తి : మండలంలోని పి.ఎర్రగుడి గ్రామ సమీపంలో చెరువు వద్ద ఉన్న వంకలో నాటుసారా తయారీ కేంద్రంపై శుక్రవారం సెబ్ అధికారులు దాడులు చేసినట్లు సెబ్ సిఐ శివసాగర్, ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు మండలం ఇమాంపురానికి చెందిన అంజనీకుమార్, కదిరేపల్లికి చెందిన సోమలానాయక్, వెంకటేష్‌నాయక్ కలిసి వంకలో నాటుసారా కాస్తున్నట్లు సమాచారం అందడంతో దాడి చేసినట్లు తెలిపారు. అయితే తమకు గమణించి నిందితులు ద్విచక్ర వాహనాలను వదిలి పరారైనట్లు తెలిపారు. దీంతో 120 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అనాథాశ్రమంలో అన్నదానం

మధుసూదన్‌రెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

గుత్తి : వైసిపి జిల్లా నాయకులు, మణికంఠ మెటల్ స్టోన్ క్రషర్స్ అధినేత 19వ వార్డు ఇన్‌ఛార్జి కె.మధుసూదన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కొత్తూరులో ఉన్న వృద్ధ, అనాథాశ్రమాల్లో శుక్రవారం అన్నదానం చేశారు. అంతకుముందు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా ఆయన నివాసానికి చేరుకుని శాలువా, గజమాలలతో సత్కరించారు. అనంతరం భారీ కేక్‌లు కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు సివి.రంగారెడ్డి, కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సర్పంచి ఎం.చంద్ర, వైసిపి నాయకులు బి.పుల్లారెడ్డి, నంద్యాల చంద్ర, మామిళ్లచెరువు నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, బోయగడ్డ రాము, బిందెల శీనా, ఇబ్రహీం, బి.సురేష్, ఇమ్రాన్, లాలు, వైసిపి క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు వైపి.బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే 24వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి బి.రమేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వైసిపి నాయకుల ప్రచారం

బెలుగుప్ప: మండల కేంద్రంలో వైసిపి నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బి.శివలింగప్ప, బోయ వెంకటేశులు. టి.పాతన్న, గాజుల రాము, నాగభూషణ, శ్రీనివాస్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో పిఒ, ఎపిఒలు కీలకం

వజ్రకరూరు : ఎన్నికల నిర్వహణలో పిఒలు, ఎపిఒల పాత్ర కీలకమని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు సూచించారు. నియోజకవర్గంలోని ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేకసార్లు ఈ తరహా విధులు నిర్వహించామనే నిర్లక్ష్యపు ధోరణిలో ఉండవద్దన్నారు. ఎన్నికల విధుల్లో ఉండే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాయదుర్గం : రాయదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సహాయ అధికారులకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పిఒలు, ఎపిఒలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో దృశ్యాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమాన్ని రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి బి.కరుణకుమారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో 400 మంది పిఒలు, ఎపిఒలు, మండల స్థాయి ఎన్నికల అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : దగ్గుపాటి

దగ్గుపాటికి గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం నియోజకవర్గంలో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేద్దామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని టిడిపి ముఖ్య నాయకులు, మాజీ కార్పొరేటర్ల ఇళ్లకు వెళ్లి తనకు మద్దతు తెలపాలని ఆహ్వానించారు. ఇందులో భాగంగా నారాయణపురంలోని బలిజ సంఘం నాయకుడు బళ్లారి వెంకటరాముడు, అనంతపురం రూరల్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాయల్ మనోజ్, నాయకులు బల్లా సురేష్, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, వంకదారు వెంకటకృష్ణను కలిసి చర్చించారు. అంతా ఏకతాటిపైకొచ్చి పని చేద్దామని పిలుపునిచ్చారు.

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్.శ్రీనివాసరావు

గుంతకల్లులో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ దేశాభివృద్ధి లో కీలక పాత్ర పోషించారని జెఎన్‌టియు ఉపకులపతి జి.వి.ఆర్ శ్రీనివాసరావు కొనియాడారు. జగ్జీవన్‌రామ్ జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక వర్శిటీ పరిపాలనా భవనంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, గొప్ప ప్రజానాయకుడని దేశాభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించారనిన్నారు. గొప్ప ప్రజానాయకుడని, అత్యంత చిన్న వయస్సులో మొదటి కేబినేట్ లో మంత్రి పదవి సాధించిన ఏకైక వ్యక్తి అని తెలిపారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా పని చేశారని, తనకితాను నిర్మించుకున్న భారతదేశ 'అమూల్య రత్నం' డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని కొనియాడార . డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయనలోని విశిష్ట వ్యక్తిత్వం, సమయపాలన , నీతి నిబద్ధతను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, బి.ఈశ్వర్ రెడ్డి, పద్మ సువర్ణ, సురేష్‌బాబు, ఓటీపీఆర్ ఐ డైరెక్టర్ బి.దుర్గా ప్రసాద్, పి.ఆర్.భానుమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ యస్.వి. సత్యనారాయణ, యం.రామశేఖరరెడ్డి, అజిత, ఉపకులపతి పి.ఎ.లు సునీల్, శ్రీనివాసులు, బోధన, బోధనేతర సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని బీసీ హాస్టల్‌లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ హాస్టల్ వార్డెన్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ తొలి ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్లు : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దామని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పట్టణంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం జగ్జీవన్‌రామ్ జీవితాంతం కృషి చేశారన్నారు. ముఖ్యంగా దళితుల కోసం ఒక ప్రత్యేకమైన సంస్థను ఏర్పాటు చేసి అన్నిరంగాల్లో ఉన్నతంగా రాణించే విధంగా చైతన్య పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, కసాపురం రమేష్, పట్టణ కమిటీ సభ్యులు జాకీర్ షాషా, వీరన్న, రాజు, ఖాదర్, ఎస్ఎఫ్ఐ నాయకులు కరుణ, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయులు భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని సిఐ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రం సమీపంలోని నేషనల్ హైవే, వై జంక్షన్ దగ్గర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంకరాజుకాలవ వెంకటేశు మాట్లాడుతూ దళిత వర్గాల హక్కుల కోసం పరితపించిన మహనీయులు జగ్జీవన్‌రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీ సుంకన్న, ఎదురూరు మల్లికార్జున, కుమార్, కొండాపురం శీన, సాకే ఓబులేసు, కొండాపురం రాజు, కొట్టాల సూరి, బాలరాజు, ఎంసీ నాగరాజు, కొండాపురం సుధీర్, లాలెప్ప, గజనాంపల్లి మల్లేష్, గజనాంపల్లి గోవిందు, కొండాపురం రంగనాయకులు, కిరణ్, కొండాపురం సునీల్, నీలూరు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న జెఎన్‌టియు విసి, సిబ్బంది

పామిడిలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

రాష్ట్రంలో కూటమిదే అధికారం : పయ్యావుల

ప్రజాశక్తి-వజ్రకరూరు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి-జనసేన కూటమిదే అధికారం అని ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఉరవకొండలో లాలూస్వామి గుడి, పాత పోస్టాఫీసు, గాంధీచౌక్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అధికార దాహంతో జగన్ అన్ని వ్యవస్థలనూ నాశనం చేస్తున్నారన్నారు. కావున అభివృద్ధి, సంక్షేమం గాడిన పడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కావున టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధి కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించుకుందామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ తనయుడు విజయసింహా పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని బెలుగుప్ప తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

చిన్నారులతో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

ముస్లిములను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని పలువురు ముస్లిములను వైసిపి నాయకులు శుక్రవారం కలిశారు. మసీదుల్లో నమాజ్ ముగిసిన అనంతరం ఇళ్లకు వెళ్తున్న ముస్లిములను వైసిపి యువనేత, కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షుడు సిబి.మంజునాథరెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జి బి.శ్రీనివాస్‌రెడ్డి, డోన్ వైసిపి ఎన్నికల పరిశీలకులు కోనా మురళీధర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీం, తదితరులు కలిసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వి.వరద రాజులు, ఎన్.ఫారూఖ్, నజీర్, కోఆప్షన్ సభ్యులు మైనుద్దీన్, వైసిపి నాయకులు బేడల వెంకటరాముడు, గురుప్రసాద్ యాదవ్, బి.రమేష్‌రెడ్డి, ఎం.రంగస్వామి, మల్లయ్యాయా దవ్, కటిక అన్వర్, డి.మహబూబ్‌బాషా, లాలూనాయక్, మెకానిక్ రాము, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల సాధనే లక్ష్యం

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల సాధనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. శుక్రవారం నగరంలోని ఉపాధ్యాయ భవనంలో జిల్లా ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు గోపీకృష్ణ అధ్యక్షతన యుఎఫ్‌ఎపిఇటిడబ్ల్యుపి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుఎఫ్‌ఎపిఇటిడబ్ల్యుపి రాష్ట్ర కో ఛైర్మన్ కరణం హరికృష్ణ, డిటిడబ్ల్యూటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిడుగు శ్రీనివాసులు, కెటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈరాలప్ప, ఎపిజిఇఎ అనంతపురం, సత్యసాయి జిల్లాల అధ్యక్షులు గోపీకృష్ణ, భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల మూల అన్వేషణ, శాస్త్రీయ శోధన, పరిష్కార సాధన దిశగా పని చేస్తోందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో త్వరలోనే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల చైతన్య సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎపిజిఇఎ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి రామునాయక్, అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు సాంబశివమ్మ, ఫోర్టో జిల్లా ఛైర్మన్ లక్ష్మీనారాయణ, సెక్రటరీ జనరల్ వెంకట్ నారాయణరెడ్డి, బీసీ టు యు శివమూర్తి, సిపిఎస్ నాయకులు ప్రభాకర్, గోపాల్, జియుఎస్ రవీంద్రనాథ్, డిటిడబ్ల్యూటిఎ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక నాయకులు

పలువురు వైసిపిలో చేరిక

పామిడి : పామిడికి చెందిన దాదాపుగా 70 కుటుంబాలు రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఫరీద్‌ఖాన్, మైనుద్దీన్, షఫీ వుల్లాఖాన్, అయూబ్ ఖాన్, ఫయాజ్‌ఖాన్, తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పాలనలో ఎంతో మంచి జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో మరింత మంచి జరుగుతుందన్న ఆశాభావంతో పార్టీలోకి చేరినట్లు తెలిపారు. గజరాంపల్లిలో 30 కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి, పామిడి మైనార్టీ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కండువాలు కప్పుతున్న వై.వెంకటరామిరెడ్డి